# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 17 అక్టోబర్ 2025 | ■ 16 పేజీలు






## పోషకాహారంపై అవగాహన కల్పించాలి



# ప్రతిష్టంభన




■ ఆదిలాబాద్ ప్రతినిధి, ప్రభాతసమాచారం

- పత్తి కొనుగోళ్లలో తొలగని ప్రతిష్టంభన
- ఖరారు కాని ముహూర్తం
- ఆటంకంగా మారిన క్రాప్ బుకింగ్..
- తేమ శాతం సడలించాలని కోరిన రైతులు
- స్లాట్ బుకింగ్, సీసీఐ తీరుపై సమావేశంలో రైతుల తీవ్ర నిరసన
- ఎమ్మెల్యేలు, సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పత్తి కొనుగోళ్ల ముహూర్తం ఎప్పుడో తేలలేదు. తేమ విషయంలో పాత నిబంధనలు వర్తిస్తాయని తేల్చి చెప్పిన అధికారులు.. 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. కిసాన్ యాప్ ద్వారా స్లాట్ నమోదు చేసుకోవడం తప్పనిసరని స్పష్టం చేశారు. పత్తి కొనుగోళ్ల సన్నద్ధతపై గురువారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్‌తో పాటు సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. మార్కెటింగ్ ఏడీ కొనుగోళ్లకు చేపడుతున్న చర్యలు వివరించారు. సీసీఐ ద్వారా కొనుగోళ్లు జరిపితేనే రైతులకు మద్దతు ధర లభ్యమవుతుందన్నారు. వ్యాపారులు తామ కొనుగోళ్లకు దూరంగా ఉంటామన్నారు.




### పార్టీ నిబంధనల మేరకే

## డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

### ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్

కాంగ్రెస్ పార్టీ ఆది స్థానం ఆదేశాలతో నియమ నిబంధనలను అనుసరించి డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులను ఎంపిక చేస్తామని ఏఐసీసీ ప్రతినిధి, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ కో-ఆర్డినేటర్లు శివలింగ్ శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, జ్యోతిలతో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయ అధ్య క్షులు మల్లిఖార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు.

### ప్రేంసాగర్ రావును పరామర్శించిన

## సీఎం, డిప్యూటీ సీఎం



7లో

### నిమిషాల వ్యవధిలో..

## ఇద్దరు మహిళల మృతి

- ఒకే రోజు ఇద్దరు మహిళల మృతితో విషాదం..
- ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం వడగామ్ గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు..




## ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు

- బెల్లంపల్లి కల్వరీ చర్చ్ పాస్టర్ ప్రవీణ్..
- అన్ని మతాలను గౌరవించాలి
- భేదాభిప్రాయాలు, రాగద్వేషాలు లేకుండా అందరూ కలిసి ఉండాలి..
- అట్టహాసంగా ముగిసిన ఉపవాస దీక్షలు
- ఆంధ్ర, పలు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో తరలివచ్చిన క్రైస్తవులు..

ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలుచేపడుతున్నట్లు ప్రముఖ కల్వరీ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా సోమ గూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ చేపట్టిన 50 రోజుల ఉపవాస దీక్షల సభ గురువారం రాత్రి అట్టహాసంగా ముగిసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల నుంచి భారీగా క్రైస్తవులు తరలి వచ్చా రు. ఉపవాస దీక్ష ముగింపు సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చిన క్రైస్తవులను ఆశీర్వదించారు పాస్టర్. పాస్టర్ ప్రవీణ్ ప్రసంగిస్తూ.. దేశ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.




### నిందితులను ఇంకెప్పుడు

## అరెస్టు చేస్తారు..?

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్

వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు మధూకర్ ఆత్మహత్యకు కారకులైన నిందితులను ఇంకెప్పుడు అరెస్టు చేస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ ప్రశ్నించారు. చెన్నూరులో గురువారం విలేకరులు సమావేశంలో మాట్లాడారు. ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.

## దండారి సంబరాలు ప్రారంభం

ఆదివాసీ గ్రామాల్లో దండారి(ఎత్మసార్ దైవం)సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆదివాసీ గూడేలలో ప్రస్తుతం ఎక్కడ చూసినా గుస్సాడి నృత్యాలు, డప్పుల మోతలు వినిపిస్తున్నాయి. ఆదివాసీలు నిర్వహించే దండారి ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. దీపావళి పండుగకు నాలుగైదు రోజుల ముందు ము ఖ్యంగ దండారి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించడం ఆదివాసీల అనవాయితీ. పండుగ అనంతరం నిర్వహించే కోలబోడి పండుగతో ముగుస్తాయి. ఉమ్మడి జిల్లా ఆదివాసీ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గురువారం పూల్లర గ్రామానికి చెందిన దండారి మండల కేంద్రంలోని ప్రెసిడేంట్‌గూడలో గల సిర్పూర్‌కర్ ఆత్రం వంశీయుల పెద్ద దేవుడి దర్శనం కోసం చేరుకున్నారు.

వివరాలు 16లో





## ‘గర్భిణీలు, బాలింతలలకు పోషకాహార
# ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు



నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రా



ష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- పాఠశాలలో మరమ్మతులు చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**కోటపల్లి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో బాలికల మూత్రశాలలు, విద్యుత్, లైటింగ్, పెయింటింగ్, గదులకు అవసరమైన మరమ్మత్తులు, ఇతర అవసరమైన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నూతన మెనూ అమలు చేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని,



ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ డీపీఆర్ఓగా
# బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ నూతన డీపీఆర్ఓగా విష్ణువర్ధన్‌గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను కలెక్టర్ అభినందించారు. జిల్లా పౌర సంబంధాల విభాగం పనితీరు మరింత ప్రభావవంతంగా ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇక్కడ డీపీఆర్ఓగా పని చేసిన తిరుమల కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. నిర్మల్ డీపీఆర్ఓగా పని చేసిన విష్ణువర్ధన్ బదిలీపై ఆదిలాబాద్‌కు వచ్చారు. ఇంతకు ముందు విష్ణువర్ధన్‌కు ఆదిలాబాద్ డీపీఆర్ఓగా పని చేసిన అనుభవం ఉంది.

## ఐఎన్‌టీయూసి
# నాయకునికి సన్మానం

**మందమర్రి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఐఎన్‌టీయూసి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సత్యనారాయణ - సుశీల దంపతులను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మేదరి బస్తీలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాలనీవాసులు సత్యనారాయణ దంపతులను సన్మానించారు. సన్మాన గ్రహీత సత్యనారా యణ మాట్లాడుతూ మాట్లాడుతూ యూనియన్ నాయకత్వం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, యూనియన్ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్
# నాయకులను నిలదీయండి

**మందమర్రి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయండి అని చెన్నూర్ నియోజకవర్గం ఇన్ చార్జీ రాజా రమేష్ పేర్కొన్నారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో మందమర్రి జాతీయ రహదారి వద్ద నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చి ఎన్ని గ్యారంటీల పేరుతో మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మహిళలకు, విద్యార్థులకు, ఒంటరి మహిళలకు, రైతులకు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు



నెరవేర్చకుండా ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ బాకీ పడ్డారని తెలిపారు. కేటీఆర్ ఆలోచనతో వచ్చిన కాంగ్రెస్ బాకీ కార్డులు జిల్లాలో ఉన్న కార్యకర్తలు ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ నాయకులను చొక్కా పట్టుకొని నిలదీయాలన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిపల్లి సంపత్, ఎండి అబ్బాస్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, తోట సురేందర్,బట్టు రాజ్ కుమార్, రవీందర్, నర్సింహులు, సుమన్, ముల్కల్ల రమేష్, అందే శ్రీకాంత్, బెల్లం అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని
# దుకాణాలను సీజ్ చేస్తాం
### అగ్నిమాపక అధికారి కార్తీక్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



నిబంధనలు పాటించకుంటే బాణాసంచా దుకాణాలు సీజ్ చేస్తామని ఆసిఫాబాద్ అగ్నిమాపక అధికారి కార్తీక్ హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని 30 బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు 14 రోజుల తాత్కాలిక లైసెన్స్‌తో కూడిన అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. దుకాణాలు జనసంద్రం, నివాస ప్రాంతాలు లేనిచోట ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు సూచించిన అన్ని నిబంధనలు పాటించని.. లేనిపక్షంలో వారి దుకాణాల అనుమతులను రద్దు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వివిధ చోట్ల స్వాధీనం చేసుకున్న 41 కిలోల గంజాయి దహనం

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో గంజాయిని సమూలంగా రూపుమార్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏఎస్పీ సురేందర్ రావు తెలిపారు. గురువారం గంజాయి కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో 18 కేసుల్లో పట్టుబడిన 41 కిలోల 918 గ్రాముల గంజాయిని నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి వద్ద శ్రీమెడికేర్ సర్వేసెస్ సెంటర్ వద్ద దహనం చేశారు. ఇందులో 21.057 కిలోల గంజాయి మొక్కలు, 20.861 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టు ఏఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎవరైన గంజాయి సాగు చేసిన, రవాణ చేసిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయిని దహనం చేయడం జరిగిందన్నారు.





## ఓటర్ కార్డు సంబంధిత దరఖాస్తులను
# త్వరగా పరిష్కరించాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు, ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ నూతన ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 వయసు పైబడిన ఓటర్లను గుర్తించాలని, వారి వివరాలను తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు, బూత్ స్థాయి అధికారులను నియమించి వారి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని, వారికి నూతన ఓటరు కార్డులను అందించాలని తెలిపారు. ఫారం 6,7,8లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కొరకు నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో
# దరఖాస్తుల స్వీకరణ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి జూలూరు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్ (బాలురు), రెబ్బెన(బాలికలు), సిర్పూర్ టి (బాలికలు), కాగజ్ నగర్ (బాలికలు) లలో గల పాఠశాలలలో 6, 7, 8, 9 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలను బి ఎల్ వి సెట్ ఎంట్రన్స్ 2025 రాసి మెరిట్ జాబితాలో ఉన్న జిల్లాకు చెందిన విద్యార్థులతో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. అడ్మిషన్ తీసుకోదలచిన అభ్యర్థులు బి ఎల్ వి సెట్ ఎంట్రన్స్ 2025 పరీక్ష రాసిన హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోగా జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు సీట్ల కేటాయింపు ప్రతిభ ఆధారంగా ఉంటుందని, షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, బి ఎల్ వి సెట్ అభ్యర్థులు లేనియెడల మిగతా విద్యార్థులకు లాటరీ పద్ధతిన సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో 6వ తరగతిలో 12, 7వ తరగతిలో 13, 8వ తరగతిలో 19, 9వ తరగతిలో 25 సీట్ల ఖాళీలకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు.

# సోమిని గ్రామానికి బస్సు ప్రారంభం

**బెజ్జూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామానికి దెబ్బతిన్న రోడ్లకు కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేయడంతో, గురువారం సోమిని గ్రామానికి ఆర్టీసీ బస్సు సోమిని గ్రామం వరకు రావడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారం ఉన్నా లేకున్నా సిర్పూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కోనేరు కోనప్ప ఎప్పుడూ ముందుటారని, వారి కృషి వల్లే బస్సు సౌకర్యం కలిగిందని అన్నారు. కోనేరు కోనప్ప వెంటే తాము ఎల్లప్పుడూ ఉంటామని, ఈ సందర్భంగా కోనేరు కోనప్పకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులకు
# ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



**ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు**

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాలల యాజమాన్యాలు చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు అన్నారు. జిల్లాలో బెస్ట్ అవైలబల్ స్కీంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్న పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆదిలాబాద్‌లోని సి.రాంరెడ్డి, కృష్ణవేణి, ప్రగతి పాఠశాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న సౌకర్యాలా గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి సునీత, ఎంఇఓ సోమ య్య, నారాయణరెడ్డి, పాఠశాల యాజమాన్యం ఆదినాథ్, వెదవ్యాస్, పెంటన్న ఉన్నారు.



# సామాజిక కార్యకర్త హఠాన్మరణం

## నార్నూర్ మండలంలో విషాద ఛాయలు

**నార్నూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** మాతంగ్ ఋషి సంస్కార కేంద్రం వ్యవస్థాపకులు, సహకార సంఘం రిటైర్డ్ ఉద్యోగి మండలంలోని తాడిహడప్నూర్ గ్రామానికి చెందిన సూర్యవంశీ పండరి గురువారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మరణ వార్తతో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. తన కవితలు రచనలతో సంస్కార,విద్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేశారని, ఆయన మృతి మాంగ్ సమాజానికి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రాఘాడ సానుభూతిని ప్రకటించారు.

## పీఏసీఎస్ చైర్మన్
# అలిబిన్ అహ్మద్‌కు ఆహ్వానం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** జల్-జంగల్-జమీన్ కోసం పోరాడిన అమరజీవి కుంరం సూరు 28వ వర్ధంతి సభ ఆహ్వాన పత్రికను సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్‌కు దంతనపల్లి గ్రామ పెద్దలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆయనతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌ను వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన అలీ బిన్ అహ్మద్ ఉన్నతాధికారులతో మాట్లాడి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు, సహకరించేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆత్రం లక్ష్మణ్, ఆత్రం షేక్ రావు, మడావి తిరుపతి, కుంరం పాండు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల బంద్‌కు ముదిరాజ్‌ల సంపూర్ణ మద్దతు

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** 42 శాతం రిజర్వేషన్ ల అమలు కోసం జస్టిస్ ఫర్ బీసీ పేరుతో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న చేపట్టే బంద్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు దార్న శ్రీనివాస్ ముదిరాజ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడుతూ... బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రిజర్వేషన్ల సౌకర్యం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఈనెల 18న బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తమ సంఘాలు సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ బంద్‌లో ముదిరాజు శ్రేణులు అందరు పాల్గొని మద్దతు తెలియజేసి బంద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పొచ్చన్న,




ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి భగవండ్లు ముదిరాజ్ పట్టణ మాజీ కార్యదర్శి ఓరగంటి శ్రీనివాస్ మాజీ కోశాధికారి ఇండ్ల భూమన్న ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు , జి.గంగన్న ముదిరాజ్, దాసు తదితరులు పాల్గొన్నారు.



### గర్భిణీలు, బాలింతలు
## పోషకాహారం తీసుకోవాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
గర్భిణీలు, బాలింతలు, పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం అవుతుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. బెల్లంపల్లిలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ఇవాంజెలినా హాజరయ్యారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. 1000 రోజుల పోషకాహారాల ప్రణాళికను ప్రాధాన్యతను వివరించారు. తగిన పోషకాలు గర్భిణీల ఆరోగ్యానికి దోహపడతాయిన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి సిడిపిఓ స్వరూపరాణి, సూపర్వైజర్స్,పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రజిత, డిపిఏ శ్యామల ,ఉమెన్ హబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సౌజన్య పాల్గొన్నారు.

## 18న సమావేశాలు నిర్వహించాలి



**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఈనెల 18న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పోషకులు ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహిం చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోషకులతో సమావేశం నిర్వహించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల స్థితిగతులను పాఠశాల అభివృద్ధికి పోషకుల సహకారం అంశాలపై చర్చించాలని సూచించారు.సమావేశాల్లో చర్చించిన అంశాలను కార్యచరణ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలో ఐదు లక్షలతో నిర్మించే ఎల్ఐసి భవనంతో పాటు మున్నూరు కాపు సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఆమెని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వపరంగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమాలకు తావు లేకుండా చర్యలు

**తాంసి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అర్హులైన లబ్ధి దారులను గుర్తించి అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్నామని తాంసి ఎంపీడీఓ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జామిడి గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆవాస్ యోజన పథకంలో అందిస్తున్న వాటాను ఆవాస్ యాప్‌లో వివరాలను ధ్రువీకరిస్తున్నట్లు తెలిపారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి




**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించే రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బీఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై
## ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు




**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లపై అధికార కాంగ్రెస్ బీజేపీ, టీఆర్ఎస్ చిత్తశుద్ధి లేకపోవడం వలన బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. గురువారం నిర్మల్‌లో జిల్లా పార్టీ సమావేశం నిర్వహించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి బీసీలకు 42 శాతం కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు. ఈనెల 18 నిర్వహించి బీసీల బందుకు పార్టీ సహకరిస్తుందని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీని గ్రామస్థాయిలో విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ హైదర్ కార్యకర్తలు ఉన్నారు.

### ఆరాధన ఆయుర్వేద
## ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ముథోల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్లోని శ్రీపశుపతినాథ్ శివాలయ మండపంలో ఆరాధన ఆయుర్వేద వెల్నెస్ రీసెర్ సెంటం (బైంసా) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యురాలు జూలీ(కేరళ) మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద మందులు- యోగ -నేచురోపతి పద్ధతుల్లో ఉపశమనం పొందవచ్చు అన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 100 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం తోపాటు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వేదాంత్ పాటిల్, బిడిసి అధ్యక్షుడు వరగంటి విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షుడు రోళ్ళ రమేష్, బీడీసీ ఉపాధ్యక్షుడు పల్లె నాగేష్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, ఆసుపత్రి పర్యవేక్షకులు పి.శ్రీనివాస్, సిబ్బంది గణేష్, పాపేష్, తదితరులు పాల్గొన్నారు.





### గ్రామీణ ప్రాంతాల రేషన్
## డీలర్లకు న్యాయం చేయాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ను కలిసి డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు, ప్రధాన కార్యదర్శి కోనేరు శేషగిరిరావు, కోశాధికారి జాడే ఆత్మ రావు మాట్లాడుతూ జిల్లాలోని రేషన్ డీలర్లకు పోర్టబిలిటీ రిక్వెస్ట్ బియ్యం మంజూరు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర షాపుల కార్డుదారులకు బియ్యం అమ్ముతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా చేయకపోతే పల్లె ప్రాంతాల డీలర్లకు ఆర్థికంగా నష్టం జరుగుతోందని తెలిపారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో పట్టణాల కన్నా ముందుగా పల్లె ప్రాంతాల డీలర్లకు సరఫరా చేపట్టాలని కోరారు. ప్రస్తుతం పట్టణాలకు ముందుగా పంపిణీ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జాప్యం జరుగుతోందని దాంతో పేద ప్రజలకు రేషన్ అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జాడే ఆత్మ రావు, గజ్జి రవీందర్, అడ్వాన్ పెంటయ్య, సిరిసింగుల శంకరయ్య పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**మందమర్రి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని, హామీల ఆమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ మండిపడ్డారు. పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో కాంగ్రెస్ బాకీ కార్డులను గురువారం ప్రజలకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు 420 హామీల యును ఇచ్చి అధికారంలోకి వచ్చి 2 సం.. పూర్తి అయినప్పటికీ ఒక్కహామీ కూడా అమలు లేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ప్రకారం ఇప్పటి వరకు ఉన్న బాకీలను వివరిస్తూ బాకీ కార్డులు అంద చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టడంతో పాటు 8 రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ యూనియన్ నాయకులు, టిఆర్ఎస్ పట్టణ ప్రజల నాయకులు వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

### గోండు సామాజిక వర్గంపై
## కక్ష సాధింపు మానుకోవాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
గోండు సామాజిక వర్గంపై కక్ష సాధింపు చర్యలను ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా మానుకోవాలని తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతరావు అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న 220 మందిని తొలగించడాన్ని నిరసిస్తూ తిర్యాని మండల కేంద్రంలో గురువారం నిరసన చేపట్టారు. సమ్మె చేస్తున్న కార్మికులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించడం అన్యాయమన్నారు.



## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను
# పోస్టల్ ద్వారా అందించాలి

■ రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6,7,8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ పవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఓటరుగా నమోదైన వారికి తపాలా శాఖ ద్వారా ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించడానికి చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో గల బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులను




పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్‌లో గల ఫారం 6, 7, 8 దరఖాస్తులు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు శ్యాం లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి సమస్య పరిష్కరించాలని కాసిపేట గని ముందు నిరసన

**కాసిపేట, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి, చిన్న ధర్మారం కాసిపేట గ్రామాల్లో నీటి సమస్యపై బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలో కాసిపేట1 గని ముందు మహిళలు, గ్రామస్తులు, యువకులు ఖాళీ బిందెలతో గేటు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సూరం సంపత్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీలో నీటి సమస్య పై ఎన్నో సార్లు మొరపెట్టుకున్నా పని కాదవడం లేదన్నారు. గ్రామ పంచాయతీలో నిధులు కొరత, కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వాన పరిస్థితిలో ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న నాయకులు కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరని వాపోయారు. కాసిపేట, ముత్యంపల్లి, చిన్న ధర్మారం గ్రామాల్లో భూగర్భ జలాల్లో నీరు లేకపోవడం వల్ల బోరు పడని పరిస్థితి ఉందని, తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సింగరేణి గని అదనపు మేనేజర్ నిఖిల్ అయ్యర్‌కు వినతిపత్రం అందించారు. సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి మూడు రోజుల్లో



సమస్యను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బాకి కిరణ్, నగరారవు ప్రసన్న , మహిళలు పోసు, లచ్చక్క, కవిత, పద్మ మహేశ్వరి, లక్ష్మీ, గ్రామ యువకులు మహేష్, శ్రీకాంత్, హనుమంత, అరవింద్, గ్రామస్తులు బర్ల రామ్మూర్తి, మైదం రవి, కిషన్, నారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులను
# వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మితమవుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించి వ్యాపారాలు చేసి ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులతో భయం
# కొండముచ్చుతో ఉపాయం

### కోతుల నియంత్రణ కోసం.. కొండెంగల ఫ్లెక్సీలు

**తాండూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సింగరేణి ప్రాంతమైన మాదారం టౌన్‌షిప్‌లో కోతుల బెడద నియంత్రణ కోసం కొండెంగల ఫోటోల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి చిన్న ఆలోచనలతో కొండెంగెల ఫోటోలతో ఫ్లెక్సీలను తయారు చేయించి కోతుల బెడద తగ్గించడం కోసం ఈ వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. గ్రామం మొత్తం ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలను అంటించడం జరిగింది. ఒకవేళ ఫ్లెక్సీలను చూసి కోతుల బెడద తగ్గితే త్వరలోనే కార్మిక కాలనీలో ప్రతి ఇంటికి ఈ కొండెంగల ఫోటోల ఫ్లెక్సీలను అంటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# సింగరేణి ప్రైవేటు పరానికి ప్రభుత్వాల కుట్ర

### టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి

**బెల్లంపల్లి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేసి హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అన్నారు. గురువారం శాంతికని గనిలో జరిగిన గేటు మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. కార్మికులకు పూర్తి లాభాల వాటాను ఇప్పించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. లాభాల వాటాలో కార్మికులను దగా చేశారని మండిపడ్డారు. సింగరేణిలో కొత్త బొగ్గు గనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నప్పటికీ, పట్టించు కోకుండా ఇతర రాష్ట్రాల్లో ఖనిజాలను వెలికి తీస్తామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెపుతుందని విమర్శించారు. సింగరేణి కార్మికులు కష్టపడి సంస్థకు వేలాది కోట్ల లాభాలు తీసుకు వస్తే లాభాల్లో వాటా కార్మికులకు ఇప్పించడంలో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ సంఘాలు విఫల మాయ్యాయన్నారు. శాంతిఖని, రామగుండం లోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుల్లో భారీగా నష్టం వస్తుం దని చెప్పడం దుర్మార్గమైన చర్యన్నారు. ఈ గనులను మూసివేసేందుకు సింగరేణి సంస్థ కుట్రలో భాగంగానే ఇలా మాట్లాడుతుందన్నారు. గనులకు ఎంతో భవిష్యత్ ఉందన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ ప్రతిష్టంబనకు గురైందన్నారు. ఇందుకు గుర్తింపు, ప్రాతి నిధ్య సంఘాలు కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గుర్తింపు



కార్మిక సంఘం కార్మికుల పేషీట్లలో చందాలను రికవరీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ విషయం పై సింగరేణి సంస్థ డైరెక్టర్ పాకు ఫిర్యాదు చేసి అడ్డు కుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలల్లో ఐఎన్ టీయూసీ, ఏఐటీయూసీ లు కార్మికులకు చేసిందేమి లేదన్నారు. సింగరేణి సంస్థను కాపాడేందుకు టీబీజీకేఎస్ పోరాటం చేపడుతుందన్నారు. సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్ కుమార్, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ లు సంపత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రమేష్, సెంట్రల్ నాయకులు దాసరి శ్రీనివాస్, సత్యనారాయణ, సంపత్ కుమార్ ట్రెసరర్ సతీష్, శాంతి కని పిట్ కార్యదర్శి హనుమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం పట్టివేత

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ (టి) మండలం నుంచి మహారాష్ట్ర రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వెంకట్రావుపేట చెక్ పోస్టు వద్ద తనిఖీ నిర్వహించి మూడు బైక్ ల నుండి 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చే సుకుని కౌటాల మండలానికి చెందిన చాపిడే విలాస్/రవిందర్. తొర్రెమ్ బండు. సంతోష్ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**బోథ్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

నాగపూర్ నుంచి పశువులను అక్రమంగా కంటైనర్ లారీలో హైదరాబాద్ కు గురువారం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బోథ్ ఎస్సై శ్రీ సాయి తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు సోనాల మండలంలోని ఘన్పూర్ చెక్ పోస్ట్ వద్ద గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే నాగ్పూర్ నుంచి అక్రమంగా దాదాపు 27 పశువులను హైదరాబాద్‌కు తరలిస్తుండగా లారీని పట్టుకున్నామని అన్నారు. లారీలో రెండు పశువులు మృతి చెందాయని, కొన్ని పశువులు చావు బతుకుల మధ్య ఉండడంతో వెటర్నరీ అసిస్టెంట్ రాథోడ్ రాజేందర్ ద్వారా వైద్యం అందించామని తెలిపారు. పశువులను బజార్‌హత్నూర్ గోశాలకు తరలించామన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న వారి పై కేసు నమోదు చేసి డ్రైవర్ జునైద్, క్లైజాక్ కురేషిలను అరెస్ట్ చేశామన్నారు. అక్రమంగా పశువులను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు కంటైనర్ లారీలలో 20 నుంచి 30పశువులను ఎక్కించి ఊపిరాడకుండా రవాణా చేస్తుండడంతో అందులో కొన్ని పశువులు మృత్యువాత పడుతున్నాయి.

## గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**కుభీర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



మండలంలోని నిగ్వ, హంపిలి సెరపెల్లి, కుప్టి గ్రామంలో ఇటీవల వివిధ కారణాల వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులకు గురువారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి మరియు నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి ప్రగాఢ సానుభూతి తెల్పి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్ మాజీ సర్పంచ్ మీరా విజయ్ కుమార్, మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ డి.రాములు, దత్తు, సాయబ్ రావు, ఆనంద్, దేవేందర్ సాయన్న, సుభాష్ గోపాల్ గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ప్రపంచ ఆహార దినోత్సవ సంబరాలు

**సోనాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి ఇంటి వద్ద తల్లిదండ్రుల సహాయంతో వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని వచ్చి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఉంచి వాటిని విక్రయించారు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రకరకాల ఆహార పదార్థాలను కొని రుచి చూశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ నవీన్ రెడ్డి స్టాళ్లను పరిశీలించి ఆహార పదార్థాలను రుచి చూసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాల తయారీ విధానం, సమతుల ఆహారం తీసుకునే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ చైతన్య, డైరెక్టర్ ఒరుగంటి ఇస్తారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాబాసాగర్ నాయకపుగూడ వాగు (ఫైల్)



ఉప్పొంగిన దిందా వాగు (ఫైల్)

# వంతెనలు నిర్మించరు.. కష్టాలు తీర్చరు..!

- వానకాలమంటే వణుకే
- మారుమూల గ్రామాలకు మెరుగుపడని రవాణా వ్యవస్థ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం
- రోడ్లు, వంతెనలు లేక దశాబ్దాలుగా అష్టకష్టాలు
- చిన్నపాటి వర్షాలకే వాగులు ఉప్పొంగి రాకపోకలు బంద్
- బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్



శివపల్లి వాగు

**చింతలమానేపల్లి, 16 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం వస్తుందంటే చాలు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సరైన రవాణా సదుపాయం లేక అత్యవసర వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఏజెన్సీ గ్రామాల వైపు ఉన్న ప్రజలు మండల కేంద్రం, జిల్లా కేంద్రాలకు చేరుకోవాలంటే సాహస యాత్ర చేయవలసి వస్తుంది. వాగులు, వంకలు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో రోజుల తరబడి సంబంధాలు తెగిపోతాయని వారి భయం ఒక్కసారి భారీ వాన పడిందా ఇక దిన దిన గండమే. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వానలు వద్దు దేవుడా అని కోరుకుంటున్నారు.

మండలంలో దశాబ్దాలుగా గ్రామాలు వంతెనలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. వరదల సమయంలో లో లెవల్ వంతెనల వద్ద వాగులు దాటుతూ పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందిస్తేనే మండలంలోని దిందా, శివపల్లి, నాయకపుగూడ గ్రామాల ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. దిందవాగుపై వంతెనను నిర్మించేందుకు నిధులు మంజూరైన అటవీశాఖ అనుమతులు లేక వాగుపై వంతెన నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. బాబాసాగర్ నాయకపుగూడ మధ్యనున్న వాగుపై ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతుండగా నేటికీ పనులు పూర్తి చేయలేదు. దీంతో నాయకపుగూడ ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివపల్లి గ్రామానికి ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం లేదు. దారి మధ్యలోనే వాగుపై వంతెన లేక కాలం వచ్చిందంటే వారి బాధలు అన్నీ ఇన్నీ కావు. వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే. వానాకాలంలో వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే మండలంలోని దిందా, శివపల్లి వాగులు దాటేందుకు పలువురు ప్రయత్నించి కొట్టుకుపోయి మృతి చెందారు 2015 సంవత్సరంలో ఎంబీఏ విద్యార్థి దాటేందుకు ప్రయత్నించి మునిగిపోయి మృతి చెందాడు. గత ఏడాది శివపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పంట పొలానికి వెళ్లి వస్తూ వాగు ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాడు. పోయిన సంవత్సరం బాబాసాగర్ నాయకపు కూడా వాగును దాటేందుకు ప్రయత్నించి ఓ వ్యక్తి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయి పిల్లర్ ఊచలు పట్టుకొని ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ వాగులు ఎప్పుడు ఉప్పొంగిన రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ అనుమతులే అడ్డంకిదిందా వాగుపై వంతెన నిర్మాణానికి నిర్మాణానికి అటవీ అనుమతులే ప్రధాన అడ్డంకిగా నిలిచాయి. ఈ వాగుపై వంతెన నిర్మాణం కోసం రూ.3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా, అటవీ అనుమతులు లేక వంతెన నిర్మాణం ఆగిపోయింది. శివపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు వర్షాకాలం బురదమయం కావడంతో పాటు దారి మధ్యలో ఉన్న వాగు వర్షాకాలం తరచూ పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వర్షాలు పడితే ఈ మార్గంలో ఉన్న వాగులు ఉప్పొంగితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ఎక్కడివారక్కడే ఉండాల్సి వస్తోంది. వాగుల పైన వంతెనలో నిర్మాణం పూర్తయితే ఈ మార్గంలో ఉన్న ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

### వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి..



బాబాసాగర్ నాయకపుగూడల మధ్య వాగుపై రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. 2019 నుంచి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే రోజుల తరబడి ఇళ్లకే పరిమితం కావాల్సివస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

-కత్తెర్ల భీమేష్, నాయకపుగూడ

### వాగు ఉప్పొంగితే అంతే..



మా ఊరికి రోడ్డు సౌకర్యం, వాగు పై వంతెన లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాము. మా ఊరు గూడెం గ్రామ పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఏ అవసరం వచ్చిన గ్రామానికి వెళ్లాలి. చిన్నపాటి వర్షం పడినా వాగు ఉప్పొంగుతుంది. నీళ్ల పారినన్ని రోజులు ఎటు వెళ్లలేని పరిస్థితి. అత్యవసర పరిస్థితులలో దేవుడు పైనే భారం. అధికారులు కల్పించుకొని మా ఊరి రోడ్డు, వంతెన ను తొందరగా పూర్తి చేయాలి. అప్పుడే మా కష్టాలు తీరుతాయి.

-గేడం భాస్కర్, శివపల్లి గ్రామం

### అనుమతులు తొందరగా తేవాలి



మా ఊరికి వంతెన నిర్మించేందుకు ఎప్పుడో నిధులు మంజూరైనాయి. అటవీశాఖ అనుమతులు లేక పనులు చేస్తలేరని అధికారులు అంటున్నారు. వాగు ఉప్పొంగితే రోజుల తరబడి ఎక్కడి జనాలు అక్కడే ఉండాల్సి వస్తుంది. దీంతో ఇబ్బంది అవుతుంది. వాగుపైన వంతెన లేకపోవడంతో మా గ్రామానికి అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని తొందరగా పనులు పూర్తి చేయాలి.

-అయిల్ల చిన్నక్క, దిందా గ్రామం




# వర్షాకాలం వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో వర్షాకాలం వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి వర్షాకాలం పట్టణంలో వరద నీరు నిల్వ ఉండకుండా చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భవిష్యత్తులో వరద నీరు నిల్వ ఉండకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వర్షాకాలానికి ముందే నాళాల్లో పేరుకుపోయిన చెత్త, చెదారం, తొలగించినట్లు తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మత్తులు చేపడతామని అన్నారు. వరద నీటి నియంత్రణకు అవసరమైతే నూతన నిర్మాణాలు చేపడతామని అన్నారు. పట్టణంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించామని, ఆయా ప్రాంతాలలో ఇకముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి, వరదనీరు చేరి, నిల్వ ఉండటం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు రోడ్లపై నిల్వ నుండకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గా నిర్వహించాలని తెలిపారు. వరద నీటి నిల్వ నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రూ. 90వేల విలువైన
# టేకు కలప స్వాధీనం

**ఇచ్చోడ, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ వచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఆర్వో టాస్క్ ఫోర్స్ బృందం, సిరిచెల్మ ఫారెస్ట్ సిబ్బంది కలిసి గుండాల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సోదాలు నిర్వహించారు. సుమారు రూ. 90 వేల విలువైన 9 టేకు దుంగలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పట్టుకున్న కలపను ఇచ్చోడ డిపోకు తరలించామన్నారు. గుండాలా గ్రామస్తులు అక్రమంగా అడవిలో నరికి వాటిని చెక్కల సైజులుగా కోయడానికి గుట్టపై సిద్ధం చేసుకోగా అధికారులు దాడులు చేయగా, దుండగులు పారిపోయారని, వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సోదాలో అమర్ సింగ్, కవిత బీటు అధికారులు సజన్ లాల్, భీంజి నాయక్, రాకేష్, స్వాతి, డ్రైవర్ సాయికుమార్ బేస్ క్యాంప్ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై అవగాహన

**ఉట్నూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర సమయంలో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్ చేస్తే ప్రాణాలు దక్కించిన వారిమి అవుతామని 108 ఈఎంటీ దత్తాత్రేయ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ లో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉట్నూర్ 108 అంబులెన్స్ సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది, ప్రజలకు సీపీఆర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఆర్ పద్ధతి ద్వారా మనిషి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈఎంటీ గణేష్, పైలెట్స్ రవీందర్, సుందర్ సింగ్ ఉన్నారు.

# సబ్బండ వర్గాలు బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కులాలు ఈనెల 18న నిర్వహించే బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూపునర్ రమేష్ కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగె ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, మాజీ ఎంపీపీలు బాలేశ్వర్ గౌడ్, అబ్దుల్ కలాం, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లాంజనేయులు తోపాటు మేరు సంఘం, గౌడ సంఘం ,యాదవ సంఘం నాయకులను కలిశారు. జిల్లా కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు ప్రజా ప్రతినిధులకు వివిధ కుల సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. వారందరూ కూడా సానుకూలంగా స్పందించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వ్యాపారస్తులు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని బీసీలకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, దీపక్ ముండే తదితరులున్నారు.



# విద్యార్థులు క్యాంపులు వినియోగించుకోవాలి

## విద్యార్థులు అపార్ ఐడిని తీసుకోవాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
రెండు రోజులుగా ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్, మావల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపలగూడ పాఠశాలలో జరుగుతున్న ఆధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అప్డేట్, బర్త్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్స్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. విద్యార్థులు అన్ని సర్టిఫికెట్స్ ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడానికి సహకరిస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ఈ మూడు మండలాల పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జనరేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఈ డిస్ట్రిక్ మేనేజర్ రవి, సెక్టోరల్ అధికారులు రఘు రమణ, తిరుపతి, మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.



## నిందితులను ఇంకెప్పుడు
# అరెస్టు చేస్తారు..?

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్

**చెన్నూరు, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధూకర్ ఆత్మహత్యకు కారకులైన నిందితులను ఇంకెప్పుడు అరెస్టు చేస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ప్రశ్నించారు. చెన్నూరులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ నాయకుడి ఆత్మహత్యకు కారకులైన వారిని ఇప్పటివరకు అరెస్ట్ చేయడం వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలున్నాయని తెలిపారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని హైకోర్టుకు వెళ్లి బెయిల్ కోసం పిటిషన్ వేసి స్వేచ్ఛగా తిరుగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అలాగే నీల్వాయి ఎస్సై కోటేశ్వరరావు నిందితులలో ఒకరు కోటేశ్వరరావు బంధువు కాబట్టి కేసును నీరుగారుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏట మధుకర్ మృతి చెంది నేటికీ ఏడు రోజులు గడుస్తున్నప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఏ ఒక్క నిందితుడిని అరెస్టు చేయలేదని పోలీసులు అధికార పార్టీ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి రఘునాథ రావు ఆదేశాల మేరకు తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని, నిందితులను అరెస్టు చేసేంతవరకు వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, కౌన్సిల్ సభ్యులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస్, వెంకట నర్సయ్య, జాడి తిరుపతి, శివ కృష్ణ, తలారి రాజు, రాజేష్, అడప శ్రీనివాస్ పాల్గొన్నారు.



**మందమర్రి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

# 18న రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపును పట్టణంలో విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ కోరారు. పట్టణం లోని ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అగ్రవర్ణాలు అణిచివేస్తూ, బీసీల హక్కులను కాల రాస్తున్నారని ఆయన మండిపడ్డారు. అగ్రవర్ణాల కుట్రల వల్ల రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీఓ జారీ చేయగా,అగ్రవర్ణాలు బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు హైకోర్టుకు వెళ్లగా రిజర్వేషన్ల అమలుపైస్టే ఇవ్వడం జరిగిందని, అగ్రకులాల కుట్ర మూలంగానే బిసి రిజర్వేషన్లు నిలిచి పోయాయని ఆయన అగ్రవర్ణాల తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. చట్టసభలతో పాటు విద్యా ఉపాధి వంటి అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి నపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం జరిగే పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాలని కోరారు. బీసీ హక్కుల సాధనలో భాగంగా ఈనెల 18న జరగనున్న రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో అన్ని కుల సంఘాలు, విద్యార్థి, కార్మిక, కర్షక, వ్యాపార, ఆటో, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ ను విజయవంతం చేయాలని అంతే కాకుండా పట్టణంలో చేపట్టనున్న నిరసన ర్యాలీలో అన్ని కుల సంఘాలు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ముఖ్య సలహాదారులు రాంసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాల రావు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, వై రాజు, ఆర్గనైజ్ సెక్రెటరీ లు జమాల్ పూరి నర్సోజీ, ఎగ్జిక్యూటింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, కుమార్, నరసింహచారి, రాయబారపు వెంకన్న, సముద్రాల శ్రీనివాస్, తరిగొప్పుల సంపత్‌లు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ అనుమతులు లభించిన ఇండ్ల పనులు ఆలస్యం కాకుండా దశల వారీగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్, బేస్‌మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను వెంటనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇప్పటికే పూర్తి అయిన, కొనసాగుతున్న ఇండ్ల పనుల పురోగతిని సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనచో మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన చోట వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్, విద్యా, పంచాయతీ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### గంజాయి నిర్మూలనకు
## ప్రజల సహకారం అవసరం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
గంజాయి నిర్మూలనకు జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ గురువారం అన్నారు. గంజాయి నిర్మూలనకు పోలీస్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 57 గంజాయి కేసులను నమోదు చేసి నిందితులను జైలుకు పంపించామన్నారు. ఈ ఏడాదిలో ఒక కోటి రూపాయల పైచిలుకు గంజాయి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

### పలువురు వీవోఏల
## ముందస్తు అరెస్టు

**జన్నారం, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలానికి చెందిన పలువురు వివోఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ వివోఎల సంఘం ఛలో సెర్ఫ్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. గురువారం జన్నారం మండలానికి చెందిన వివోఎల సంఘం నాయకులు బి.రమేశ్, లక్ష్మీనారాయణలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం సరికాదని వారన్నారు.

## సేంద్రియ పద్ధతుల్లో సాగుతో లాభాలు

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో, నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యశ్రీ మహిళా ఉత్పత్తిదారుల సంస్థ రూపొందించిన సూక్ష్మ హరిత ఆహారం తయారీ, మార్కెటింగ్ కార్యక్రమం అభినందనీయంగా సాగుతోంది. సుమారు 1500 మంది మహిళా రైతుల సభ్యత్వంతో ఉన్న ఈ ధాన్యశ్రీ సంస్థ, మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా ఎదగే దిశగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులను నాణ్యమైన సేంద్రియ పద్ధతుల్లో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి మార్కెట్ చేయడం ద్వారా సంస్థ మరింత లాభాలు సాధించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఉదయపు నడకలో, సభ్యులకు సూక్ష్మ హరిత ఆహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఆహారంలో మైక్రో గ్రీన్స్‌ను చేర్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు నియంత్రణలో ఉండడం, రక్తశుద్ధి,



హిమోగ్లోబిన్ పెరుగుదలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్, ఆంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మైక్రో గ్రీన్స్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని డిఆర్డిఓ తెలిపారు. మహిళా రైతులు సేంద్రియ ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు.

## 'బంద్‌కు అందరూ సహకరించాలి'



**ఉట్నూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం నిర్వహించే రాష్ట్ర బందుకు అందరూ సహకరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఉట్నూర్ మండల కన్వీనర్ లింగాగౌడ్ కోరారు. గురువారం ఉట్నూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించే జీవోలను కోర్టులు కొట్టివేయడం బాధను కలిగించిందన్నారు. శనివారం నాటి బంద్‌లో అందరూ పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని ఆయన కోరారు.



### జీఎస్టీ తగ్గింపు పోస్టర్‌ను
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ముథోల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జీఎస్టీ తగ్గింపు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం 18% నుంచి 5%కి జీఎస్టీ తగ్గించడంతో వ్యవసాయం, విద్య, వైద్యం రంగాల్లో పేదలకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. దీపావళి పండుగకు ముందు ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం పేదల ఇండ్లలో వెలుగులు నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి
## నిధులు మంజూరు చేయండి



**జైనూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆశిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని బాండేర్ గ్రామానికి మంజూరైన అశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గురువారం హైదరాబాద్‌లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సభ్యశాసి గోస్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు బాండేర్ వీటీడీఏ అధ్యక్షుడు భీంరావు తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.


## ప్రతీ బిడ్డకు తల్లిపాలు అందజేయాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే అందజేయాలని మండల వైద్యాధికారి డా. నిఖిల్ రాజ్ సూచించారు. గురువారం భీంపూర్ మండలంలో తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందజేయాలన్నారు. దీంతో వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డలకు టీకాలను అందజేసినట్లు పేర్కొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏర్పాటు కోసం భీమినిలో స్థల పరిశీలన

**భీమిని, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
భీమిని మండల కేంద్రంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏర్పాటు కోసం మంచిర్యాల బెల్లంపల్లి హెచ్డిఎఫ్సి అధికారులు భీమిని గ్రామాన్ని సందర్శించి బ్యాంక్ ఏర్పాటు కోసం ప్రజలతో మాట్లాడారు. భీమినిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒకటే ఉండటంతో ప్రజలకు బ్యాంక్ సౌకర్యాలు అందనీ పరిస్థితి ఇక్కడ నెలకొంది. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల రుణాలు, పొదుపుల కోసం తెలంగాణ గ్రామీణ బ్యాంకు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి సంఘాల సభ్యులకు నెలకొందని దీంతోపాటు రైతులకు సరైన రుణాలు అందని పరిస్థితి మండలంలో నెలకొంది దీంతో విషయం తెలుసుకున్న హెచ్డిఎఫ్సి బ్యాంక్ అధికారులు నూతన శాఖను ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఎక్కడ బ్యాంకు ఏర్పాటు చేస్తే బాగుంటుంది స్థలం ఎక్కడ అణువుగా ఉందో తెలుసుకోవడానికి భీమినికి వచ్చారు. ప్రజలతో మాట్లాడి బ్యాంకు ఏర్పాటు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఇక్కడ నెలకొల్పితే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కచ్చితంగా బ్యాంకు ఏర్పాటు చేయాలని ప్రజలు బ్యాంక్ అధికారులకు సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉండడంతో రైతులకు సేవలు పూర్తి స్థాయిలో అందక ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకు ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.





ప్రేమ విఫలం కావడం, కుటుంబ కలహాలు, చదువులో రాణించకపోవడం, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడం.. తదితర కారణాలతో ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం చూపక పోగా.. వారి పిల్లలు, కుటుంబ సభ్యులు అనాథలుగా మారుతున్నారు. ఒక్క క్షణం ఆలోచించగలిగితే ఆత్మహత్య ఆలోచనలను దూరం చేసుకోవచ్చు. అన్ని సమస్యలకు సూసాడ్ అనేది పరిష్కార మార్గం కాదు. పైగా తమవారిని, తమను నమ్ముకున్న వారిని మరింత కష్టాల్లోకి నెడుతుంది.

1 ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. మాయమాటలతో అభం శుభ తెలియని బాలికను ట్రాప్ చేశాడు. అతని మాటలు నమ్మిన ఆ మైనర్ ఇంట్లో నుంచి పారిపోయింది. దీంతో ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.

2 మహబూబాబాద్ జిల్లాలోని ఓ మండలానికి చెందిన తొమ్మిదేండ్ల బాలుడికి ఆన్‌లైన్ క్లాసుల కోసం తండ్రి సెల్‌ఫోన్ కొనిచ్చాడు. దానికి బ్యాంక్ అకౌంట్ లింక్ చేసి.. వద్దు అమ్మగా వచ్చిన రూ.2 లక్షలు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌తో తండ్రి అకౌంట్ నుంచి పోగొట్టాడు.

3 సూర్యాపేటలో ఈ మధ్యనే ఓ డిగ్రీ స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నాడు. తల్లిదండ్రులు టెంపుల్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని టైమ్‌లో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గుడి నుంచి వచ్చిన పేరెంట్స్ కొడుకు మృతదేహం చూసి కన్నీరుమున్నీరయ్యారు.

4 రంగారెడ్డి జిల్లా మీర్‌పేట సర్వోదయ నగర్‌లో మరో ఘటన జరిగింది. తండ్రి మందలించాడని పదో తరగతి చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మొబైల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతుంటే వద్దని వారించినందుకు మనోవేదనతో ప్రాణాలు తీసుకున్నాడు.

...ఇవే కాకుండా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాలకు గురై చాలా మంది చనిపోతున్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్య చేసుకుని.. తల్లిదండ్రులకు, అయినవారికి కడుపుకోత మిగుల్చుతున్నారు.

# సూసైడ్!

## ..కాదు పరిష్కారం


- మానసిక ఆందోళనలో యువతరం
- ఆలోచనలను దూరం చేస్తున్న సెల్ ఫోన్ గేమ్స్
- ప్రేమలు, చిన్న చిన్న తగాదాలతో మనస్తాపం
- ఏ చిన్న సమస్యను తట్టుకోలేని టెంపర్‌మెంట్
- పేరెంట్స్‌తో అటాచ్‌మెంట్ తగ్గడంతోనే సమస్య
- టీనేజ్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలపై ఆందోళన





### పెరిగిన యువత ఆత్మహత్యలు

ఆధునిక జీవన విధానంలో పిల్లలపై తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయతలు కొరవడటం, వారి కోసం సరైన సమయాన్ని వెచ్చించలేకపోవడం, పిల్లలు ఏమి చేస్తున్నారో పట్టించుకునే సమయం లేకపోవడంతో చాలామంది మానసిక సంఘర్షణకులోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో టీనేజ్, 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు వారే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు క్రైం రికార్డుల ద్వారా వెల్లడవుతోంది. రోడ్డు యాక్సిడెంట్ల మరణాల తర్వాత రెండో స్థానంలో సూసైడ్స్ ఉంటున్నాయి. తాజాగా ఆన్‌లైన్‌కు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేసులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి.



### సంకేతాలు తెలుసుకోవచ్చు..

ఆత్మహత్యకు పాల్పడాలనుకునే వారిని ముందుగా గుర్తించవచ్చంటున్నారు మానసిన నిపుణులు. డల్‌గా ఉండటం, ఇతరులతో కలవకపోవడం, ఏకాంతంగా గడపడం, ఆకలి, నిద్ర లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం.. విషాద భరితమైన సీరియల్స్ చూడటం, జోక్స్ వచ్చినా స్పందించక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. అలాంటి వారు తమ మనస్సులోని బాధను ఎదుటి వారితో చెప్పుకోవడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందంటున్నారు. "నాకు చనిపోవాలని ఉంది.. ఈ జీవితం ఎందుకు.. ఏమీ సాధించలేక పోతున్నా" అని సన్నిహితుల వద్ద పదేపదే అనడం. ఆల్కహాల్ ఎక్కువగా సేవించడం, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ చెట్టుకు ఢీకొట్టడం వంటివి చేస్తుంటారని చెపుతున్నారు.

### యువతలో సమస్యలు

గతంలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. కానీ, నేడు ప్రేమ విఫలమవడం.. చదువులో రాణించలేక పోవడం.. మానసిక ఒత్తిడి.. నవ దంపతుల్లో సర్దుబాటు సమస్యలు వంటి కారణాలతో యువతీ, యువకులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

### మానసిక ఆందోళన

ఆత్మహత్య ఆలోచన.. ఒక మానసిక సమస్యే అంటున్నారు డాక్టర్లు. అట్లాంటి వారికి జీవితం విలువ తెలియజేయాలి. చనిపోయేందుకు దారికాదు... బతికేందుకు మార్గం చూపించాలంటున్నారు. స్టూడెంట్స్ సూసైడ్‌కు దారితీసే పరిస్థితులను అధిగమించేలా స్కూళ్లు, కాలేజీల్లో కౌన్సెలింగ్ సెంటర్ల వంటివి ఏర్పాటు చేస్తే మేలంటున్నారు మానసిక వైద్య నిపుణులు.

### టీనేజ్‌లోనే ఫోన్‌కు బానిసలు

ఓ కుటుంబం హోటల్లో డిన్నర్‌కు వెళ్లింద నుకోండి. అక్కడ సహజంగా తల్లిదండ్రులు చేసే పని ఏంటంటే.. ఆర్డర్ చేసిన ఫుడ్ వచ్చే దాకా సెల్ ఫోన్లు తీసి చూసుకోవడం. అలాగే, పక్కనున్న పిల్లలకు కూడా ట్యాబ్‌లు ఇచ్చేస్తారు. అందులో ఓ వీడియోనో, లేకపోతే ఏదైనా గేమ్ ప్లే అవుతూ ఉంటుంది. కొన్ని సార్లు భోజనం చేసేటప్పుడు కూడా సెల్ ఫోన్‌ను పదే పదే చూస్తుంటారు. తినేటప్పుడు పిల్లల దగ్గరి నుంచి సెల్‌ఫోన్ తీసుకోవడానికి ట్రై చేస్తే.. వారు గోల గోల చేసేస్తారు. ఇది కచ్చితంగా తల్లిదండ్రులదే తప్పు. పిల్లలకు టైంపాస్ కావడానికి ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడంలో తల్లిదండ్రుల అలసత్వం ఉంది. (దాన్ని డిపెండెన్సీ సింక్రోమ్ అంటారు) ఇది హోటల్‌కే పరిమితం కాదు.. చాలా మంది ఇండ్లలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది.



## తిలక్ వర్మను సన్మానించిన చిరంజీవి..

ఆసియాకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మ మెగాస్టార్ చిరంజీవిని 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సెట్‌లో కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి స్వయంగా పూల మాలతో తిలక్ వర్మను సన్మానించి, ఆయన అద్భుతమైన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. కేవలం సన్మానంతో ఆగకుండా, మూవీ సెట్‌లో తిలక్ వర్మతో కలిసి కేక్ కట్ చేశారు. అంతేకాదు, ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో తిలక్ విజయ క్షణాన్ని ప్రతిబింబించే ఒక ప్రత్యేక ఫోటోను చిరంజీవి బహుమతిగా అందించారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో నయనతార, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి, కేథరిన్ థ్రెసా, సుష్మిత కొణిదెలతో సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## 'బాహుబలి: ది ఎపిక్' సెన్సార్ పూర్తి..

దేశవ్యాప్తంగా సినిమా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాహుబలి సిరీస్ మళ్లీ తెరపైకి రాబోతుంది. రెండు భాగాలను కలిపి, కొత్తగా కట్ చేసి, మరింత అద్భుతంగా "బాహుబలి: ది ఎపిక్" పేరుతో అక్టోబర్ 31, 2025న థియేటర్లలో విడుదల చేయబోతున్నారు. ఈ స్పెషల్ ఎడిషన్‌కు U/A 16 + సర్టిఫికేట్ లభించగా, 3 గంటల 45 నిమిషాల రన్‌టైమ్‌తో ప్రేక్షకులను అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్ డ్రామా, గ్రాండ్ యాక్షన్ సీన్స్‌తో మాయలోకి తీసుకెళ్లనుంది.మాహిష్మతి సామ్రాజ్యం, బాహుబలి(Prabhas), భల్లాలదేవ, దేవసేన, కట్టప్ప వంటి పవర్ ఫుల్ పాత్రలు మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో, ఆనందంలో తేలిపోతున్నారు అభిమానులు. రాజమౌళి(Rajamouli) సృష్టించిన ఈ ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడాలనే ఆసక్తి అందరికి విపరీతంగా పెరిగిపోతుంది.ఈ సినిమాను ప్రేక్షకులకు మరింత అద్భుతమైన అనుభూతి కలిగించేలా IMAX, 4DX, Dolby Cinema, DBox, EpiQ, ICE, PCX లాంటి అత్యాధునిక ఫార్మాట్లలో విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇన్ని మల్టీప్లెక్స్ ఫార్మాట్లలో ఒకేసారి రిలీజ్ కావడం చాలా అరుదు.నిర్మాత శోభు యార్లగడ్డ మాట్లాడుతూ, అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి ఈ సినిమాను అన్ని ఫార్మాట్లకు టైం మీదగా రెడీ చేయడం కోసం కష్టపడుతున్నామని తెలిపారు.ఇప్పటికే ఉన్న హైప్, గతంలో ఈ సినిమా సృష్టించిన సంచలనం చూస్తే, ఈసారి బాహుబలి రీకట్ వెర్షన్ కూడా బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. భారీ స్థాయిలో విజువల్స్, భావోద్వేగాలతో నిండిన కథ, టెక్నికల్ ప్రెజెంటేషన్ ఈ సినిమాను మరో మెట్టు ఎక్కించబోతున్నాయి. అక్టోబర్ 31 రిలీజ్ డేట్‌గా ఫిక్స్ కాగా, అక్టోబర్ 29న ప్రీమియర్ షోలు జరగనున్నాయి.





## తెలుసు కదా.. ఒక భావోద్వేగ యుద్ధం!

చుక్క రక్తం కూడా చిందకుండా యుద్ధం చేసిన వరుణ్ అనే ఆసక్తికరమైన పాత్రని 'తెలుసు కదా' సినిమాలో పోషించానని, ఏడాది కాలంగా ఆ పాత్రలో ఉన్న నేను ఇప్పుడు గుడ్ బై చెబుతుంటే బాధగా ఉందన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రమే 'తెలుసు కదా'. రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్, కృతిప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో బుధవారం రాత్రి విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "ఈ సినిమా ఒక భావోద్వేగ యుద్ధం. చూసిన ప్రతి ఒక్కరినీ తనలోకి లాగేస్తుంది. నేను పోషించిన వరుణ్ పాత్ర ఎంతో విప్లవాత్మకమైనది, మరెంతో ఆసక్తికరమైనది. చివరిగా ఆ పాత్రలో ఉంటూ మాట్లాడుతున్నా. ఈ దీపావళికి వస్తున్న నాలుగు సినిమాల్లో మంచి సినిమా గెలవాలని కోరుకుంటున్నా" అన్నారు. నిర్మాత కృతిప్రసాద్ మాట్లాడుతూ "వినగానే కనెక్ట్ అయ్యి చేసిన సినిమా ఇది. ప్రతి ప్రేక్షకుడి మనసునీ తాకే కథ ఇది" అన్నారు. ఈ కార్యక్రమంలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి తదితరులు పాల్గొన్నారు.



విధి తనని ఇంత దూరం తీసుకొస్తుందని ఎప్పుడూ ఊహించలేదని అంటోంది అందాల తార అనుపమ. ఈ ఏడాది 'డ్రాగన్', 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ', 'పరదా', 'కిష్కంధపురి' ఇలా వరుసగా నాలుగు సినిమాలతో తెరపై సందడి చేసిందీ భామ. శుక్రవారం రానున్న 'బైసన్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ నేపథ్యంలోనే అనుపమ మాట్లాడుతూ.. "మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో కాల్షీట్లు కుదరక చేయలేదు. మళ్లీ మారితో పనిచేసే అవకాశం వస్తుందో రాదో అనుకున్న నాకు.. 'బైసన్' ఆ అదృష్టాన్ని దక్కేలా చేసింది. నా తొలి చిత్రం 'ప్రేమమ్' చేస్తున్నప్పుడు సినిమా కేవలం మాధ్యమం మాత్రమే కాదు.. మాయాజాలమని గ్రహించా. అప్పుడు నేను సినిమా గురించి తెలియని వ్యక్తిని.. కానీ చాలా ఉత్సాహంతో ఉండేదాన్ని. మళ్లీ పదేళ్ల తర్వాత 'బైసన్' ఫొటో షూట్ సమయంలో.. అలాంటి అనుభూతే కలిగింది" అని చెప్పుకొచ్చింది.

## మాధ్యమం కాదు.. మాయాజాలం



## జిల్లాలో పత్తి కొనుగోలు
# సజావుగా సాగేలా చర్యలు

- కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహజన్ సూచన
- పత్తి, సోయా కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష
- కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన కల్పించాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- తేమ శాతంలో సడలింపు ఇవ్వాలి: ఎమ్మెల్యే అనిల్

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో తెల్ల బంగారం (పత్తి), సోయా బీన్ పంటకొనుగోలు ప్రక్రియ పెద్ద ఎత్తున జరగనున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం కొనుగోళ్లపై దృష్టి సారించారు. ఈ మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారం పత్తి కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ... పత్తి కొనుగోలు ప్రక్రి య సజావుగా సాగేలా అధికార యం త్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్కెట్ యార్డులలో రైతుల కోసం మౌలిక వసతులతో పాటు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేస్తామన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. పత్తి కొనుగోలు చేపట్టిన తర్వాత వారం లోపల రైతుల కు డబ్బులు అందేలా చూడాలని సీసీఐ అధికారులకు ఆదేశించారు. అటు పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ఎస్పీ అఖిల్ మహజన్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రి య ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా యూనియన్ సభ్యులతో డీఎస్పీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. యాప్‌లో రైతులు తమ వివరాలను నమోదు చేసే క్రమంలో అధికారులు సైతం వారికి సహకరించాలని అన్నారు. నెట్వర్ లు లేనిచోట సంబంధిత సంస్థలు సెల్ టవర్స్ ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు మరింత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రైతుల కోసమే ప్రతి ఒక్కరూ పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ...**
పత్తి తేమ శాతం విషయంలో సడలింపు కల్పించాలనీ అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికే సరైన నెట్వర్‌లు లేవని, కావున ఈ విషయంపై అధికారులు చర్యలుతీసుకోవాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో రైతులు ఎక్కడైనా పత్తి అమ్ముకునే విధంగా చూడాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వరరావు, ట్రైన్ కలెక్టర్ సలోని, పలువురు అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## 21న పోలీసుల సంస్మరణ వేడుకలు
### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసుల సంస్మరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో వేడుకలపై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. 21న అన్ని పోలీస్ స్టేషన్‌లలో జెండాను ఎగురవేసి అమరులైన పోలీసులకు నివాళులు అర్పించాలన్నారు. 24 వరకు అన్ని పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించి ముగింపు వేడుకల్లో బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సంస్కరణ పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని అమరులైన కుటుంబాల కష్టాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి అవినాష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకులతో మంచి
## సేవలు అందుతున్నాయి

**దండేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
బ్యాంకులతో ప్రజలకు మంచి సేవలు అందుకున్నాయని దండేపల్లి మండల సిఎఫ్ఎల్ కౌన్సిలర్ హరీష్ సూచించారు. గురువారం జన్నారంలో మహిళలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా సేవిం గ్స్, ఇన్సూరెన్స్, లోన్‌లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్యాంకులతో ప్రజల సొమ్ము భద్రత ఉంటుందన్నారు.



# నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
విద్య వ్యవస్థ అభివృద్ధి చర్యలలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యమైన సిమెంట్, ఇసుకను వినియోగించాలని, పనులలో నాణ్యత పాటించాలని తెలిపారు. తెలంగాణ సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌లతో కలిసి పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన విద్యుత్, మూత్రశాలలు, భోజనశాల ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ట్రైబల్ స్పోర్ట్స్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**జన్నారం, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిరాల జిల్లా స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మైదానం, లక్షెట్టిపేట్ లో గురువారం నిర్వహించగా జన్నారం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, నిర్వహించిన అన్ని ఆటల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారని, ప్రధానోపాధ్యాయులు ఎం శివరాం తెలిపారు. ఈ జిల్లాస్థాయి జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి,కబడ్డీ సీనియర్స్ విభాగంలో జె. రాహుల్, మహేందర్ కెప్టెన్,వైస్ కెప్టెన్‌గా, ఖోఖో సీనియర్స్లో ఆర్.యువరాజ్,దుర్గా దాస్,ఎన్. విలాస్, ఎస్. గణేష్, జూనియర్ ఖోఖో విభాగంలో ఎస్ ఈశ్వర్, కే. రంజిత్, వాలీబాల్ జూనియర్స్ లో ఏం సంతోష్, అథ్లెటిక్స్ విభాగంలో మూడు కిలోమీటర్లు, 1.5 కిలోమీటర్ రన్నింగ్‌లో ఆర్. యువరాజ్, టీ.చందులాల్, 800 మీటర్ల విభాగంలో ఆర్.దుర్గా దాస్, ఆర్ కిరణ్ 200 మీటర్స్ విభాగంలో, ఆర్. సాయికిరణ్ హై జంప్లో, లాంగ్ జంప్ లో ఆర్ కిరణ్, జూనియర్ అథ్లెటిక్స్లో ఏ. సంతోష్ 200 మీటర్స్మరియు 400 మీటర్స్ విభాగంలో, డిస్కస్త్రోలో జె. రాహుల్ వీరంతా జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, ఏటూరునాగారంలో నిర్వహించే జోనల్ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికైనారన్నారు. జిల్లాలోని 16 గిరిజన ఆశ్రమ పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో జన్నారం గిరిజన ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు అన్ని ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి ఓవరల్ ఛాంపియన్షిప్ సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు శివరాజం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను వారిని ఆ స్థాయికి తీసుకెళ్లిన పిడి గణేష్‌ను అభినందించారు.



## దేవాపూర్‌లో దండారి సంబరాలు

**కాసిపేట, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పల వాగు ప్రాంతంలో ఆదివాసీలు గురువారం దండారి సంబరాలను ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డిలకు ఆదివాసి సంఘం నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్యాలతో సందడి చేశారు. సాంప్రదాయ రీతిలో నిర్వహించిన ఆదివాసీల కార్యక్రమాలు అలరించాయి.














# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



- విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపునకు ఎన్‌సిసి శిక్షణ ఎంతో దోహదం చేస్తుంది
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, లెఫ్టినెంట్ కల్నాల్ అరవింద్ కిచర్
- పోలీస్ శిక్షణ కేంద్రంలో క్యాంప్ ఫైర్ ■ ఆకట్టుకున్న ఎన్‌సిసి కేడెట్లు దేశభక్తి గీతాలు, నృత్యాలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన ఎన్‌సిసి సాంస్కృతిక కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లెఫ్టినెంట్ కల్నాల్ అరవింద్ కిచర్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి అధికారులు నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన ఎన్‌సిసి కేడెట్లు 10 రోజుల శిక్షణ శిబిరంలో భాగంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమ శిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతా భావాల పెంపుకు ఎన్‌సిసి శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, ఎన్‌సిసి ద్వారా నాయకత్వం, జట్టు స్ఫూర్తి, సేవా తత్వం వంటి విలువలు అలవర్చుకోవడం సమాజానికి శుభ సూచకమని పేర్కొన్నారు. విద్యార్థి దశలో తానూ ఎన్‌సిసి కార్యక్రమాలను దగ్గరగా గమనించానని గుర్తుచేసిన కలెక్టర్, కేడెట్లు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. లెఫ్టినెంట్ కర్నల్ అరవింద్ కిచర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో ఎన్‌సిసి కార్యకలాపాలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని, కేడెట్లు క్రమశిక్షణతో పాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి కేడెట్లు దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



అనంతరం కలెక్టర్ విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే క్యాంప్ ఫైర్‌ను కలెక్టర్ వెలిగించారు.కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిసి అధికారులు, శిక్షకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయి

**లక్షెట్టిపేట, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయని తెలంగాణ రాష్ట్ర హెల్త్ కమిషనర్ డాక్టర్ అజయ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సూపరిండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## మాల మహానాడు రాక్స్ జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్

**మందమర్రి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
మాల మహానాడు రాక్స్ జిల్లా అధ్యక్షులుగా క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన నక్క శ్రీనివాస్ ను నియమిస్తూ రాక్స్ జాతీయ అధ్యక్షులు రత్నాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో జై భీమ్ సైనిక రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం, దళిత సామాజిక ఉద్యమకారులు శరత్, శ్రీనివాస రావు, బల్లెం లక్ష్మణ్ గజెల్లి రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.



## రైతులకు మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

**నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
పంటలు పండించిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మొక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలకు 2400 ధర చెల్లిస్తుందని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్ద న్నారు. రెండు రోజుల్లో సోయ కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి ఎఫ్ఎసిహెచ్ చైర్మన్ రాజేందర్ మార్కెట్ అధికారి ప్రవీణ్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బాధితులకు భరోసా కల్పించాలి




- ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరు కున్న పోలీస్ కమిషనర్‌కు అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, స మస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్‌స్టేషన్ రిసె ప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు రికా ర్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్, ప్రా పర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధ తతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మ ర్యాద పూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రోడ్డు ప్ర మాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఏసీపీ ప్రకాష్, రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ స్వరూప్‌రాజ్ పాల్గొన్నారు.




## బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ నైతిక మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం వెల్లడించారు. గురువారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మంచిర్యాల నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీతోనే ఆదిలాబాద్ అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పద్మశాలి సంఘం అధ్యక్షురాలు నవత, వడ్డెర సంఘం జిల్లా ధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపునకు పనిచేయాలని కోరారు.



# నిమిషాల వ్యవధిలో... ఇద్దరు మహిళల మృతి





## ఒకే రోజు ఇద్దరు మృతితో వడగామ్ గ్రామంలో విషాదం

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఒకే రోజు ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని వడగామ్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుం బసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం ఆత్రం లచ్చుబాయి(60) ఇంటి పనులు చేస్తూ అకస్మికంగా స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మృతి చెందింది. ఆదే గ్రామానికి చెందిన సి డాం జారుబాయి (25) వారం రోజులుగా జ్వరంతో బాధ పడుతుంది. రెండు రోజుల క్రితం మండల కేం ద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వైద్యం అందించగా.. ఆరోగ్యం కొంత కుదుటపడింది. గురువారం ఉదయం చేతి పంపు నుంచి నీటిని తీసుకోస్తుండగా.. కడుపులో మంట ఉందని కళ్లు తిరిగి కింద పడింది. ఆటోలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇద్దరు మహిళలు ఒకే సమయంలో మృతి చెందడంతో వడగామ్ గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**నేరడిగొండ, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ గ్రామ సమీపం లో గుర్తు తెలియని వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెంది నట్లు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ తెలిపారు. ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం బుద్ధికొండ గ్రామ సమీపంలో నవీన్ రెడ్డికి చెందిన వ్యవసాయ పొలంలో సుమారుగా 40 నుండి 45 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలి యని వ్యక్తి విద్యుత్ షాక్‌తో మరణించాడు. మృతుడు తెల్లటి చొక్కా, జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. గుర్తు తెలియని వ్యక్తి వివరాలు తెలిసి ఉంటే ఈ నెంబర్ 8712659947 కు కాల్ చేయాలని ఎస్సై తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**లక్షెట్టిపేట, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండల పరిధిలోని ఎల్లారం గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెంఘటన లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. ఎస్సై గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వావిలాల రమేష్(39) లారీ డ్రైవర్ గా పని చేస్తుంటాడు. డ్యూటీ దిగి వచ్చి మద్యానికి బానిస అయ్యాడు. గత కొద్ది రోజుల నుంచి డ్రైవింగ్ కి వెళ్లకుండా అతిగా మద్యం సేవిస్తున్నాడు. ఇంట్లో వాల్లు మద్యం మానుకోవాలని ఎంత చెప్పినప్పటికీ మద్యం మాత్రం మానడం లేదు. ఈనెల 14న మంచిర్యాల వెళ్లి మధ్యాహ్నం అతిగా మద్యం సేవించి వచ్చి మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో రేకుల కింది వాసనికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య రజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ఇచ్చోడ, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకు తరలిస్తున్న మూడు ట్రా క్టర్లను అటవీశాఖ అధి కారులు పట్టుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కొంత మంది ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలించి మండల కేంద్రంలో విక్రయిస్తున్నట్లు తెలిసింది. అటవీ శాఖ అధికారి పుండలీక్ రెండు రోజుల క్రితం ట్రా క్టర్‌ను పట్టుకోగా గురువారం టైగర్ జోన్ అధికారులు మరో మూడు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు.

## బాలిక అదృశ్యం

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండలంలోని దహెగాంలో అత్తగారి ఊరిలో నివాసం ఉం టున్న మహారాష్ట్రకు చెందిన ఆకాష్ కూతురు అదృశ్యమైనట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఈ నెల 13న భార్యభర్తలు కూలీ పనులకు వెళ్లగా కూతురు కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసును తలమడుగు పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయనున్నట్లు వివరించారు.

# ప్రాణాలు తీసిన క్షణికావేశం

## భార్యను గొడ్డలితో కొట్టి చంపిన భర్త

**గుడిహత్నూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని సీతా గొంది గ్రామంలో దారు ణం చోటుచేసుకుంది. తాగిన మైకంలో భార్యను హత మార్చిన ఘటన మండలంలో కలకలం రేపుతుంది. సీతా గొంది గ్రామానికి చెందిన సిడాం సంతోష్ మ ద్యం తాగి గురువారం భార్య లక్ష్మిబాయితో గొడవప డ్డాడు. క్షణికావేశంలో భార్యపై గొడ్డలితో దాడి చేయగా భార్య లక్ష్మీబాయి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా భర్త సంతోష్ భార్యను హతమార్చిన తర్వాత పోలీస్ స్టేషన్‌కి వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.



# గుడుంబా స్వాధీనం.. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**బెజ్జూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

గుడుంబా విక్రయాలు జరుపుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోతేపల్లి, బొంబాయి గూడ గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయని అందిన సమాచారం మేరకు గురువారం దాడులు చేయగా పోతపెల్లి గ్రామంలో పది లీటర్ల గుడుంబా, బొంబాయి గూడ గ్రామంలో రెండు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో గుడుంబా తయారుచేసిన అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టే బుల్స్ శ్యామ్, సురేష్ పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

పేకాట ఆడుతున్న 6 గురిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతమానే పల్లి మండలంలోని బాబా సాగర్ గ్రామ శివారులోని పేకాట ఆడుతున్నట్లు వచ్చిన వచ్చిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం టాస్కోర్స్ పోలీసులు దాడులు నిర్వహించగా 5గురు పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. ఒకరు పారిపోయాడు. వీరి వద్ద నుంచి రూ 16 వేల 80 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

# డబ్బులు దండుకున్న మధ్యవర్తిపై కేసు

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

మధ్యవర్తిగా వ్యవహరిస్తూ కోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చేలా చూస్తా నని, పెద్దల సమక్షంలో సెటిల్మెంట్ చేస్తానని డబ్బులు వసూలు చేసిన నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ కె.నాగరాజు తెలిపారు. హైకోర్టులో జడ్జీలు, న్యాయవాదులు పరిచయం ఉన్నారని నమ్మబలికి బాధితుల నుంచి రూ.3 లక్షల 50వేలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌కు చెందిన ఫిర్యాదుదారు కుమారుడు, కోడలు మధ్య గొడవలు ఉన్నాయి. మధ్యవర్తిగా పరిచయం ఉన్న జైనూర్ మండలంలోని బూసిమెట్టకు చెందిన జాడే రవీందర్ బాధితు లను నమ్మబలికి అందినకాడికి దండుకున్నాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా టున్నాడు. మొదట రూ.3లక్షలు ఇవ్వగా ఆ తర్వాత కేసు నమోదు చేయిస్తానని బెదిరించి మరో రూ.50 వేలు తీసుకున్నాడు. డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడడంతో బాధితురాలు గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

### అత్తింటి వేధింపులు భరించలేక

## వివాహిత ఆత్మహత్య

**ముథోల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాసర మండలంలో చోటు చేసుకుంది. సీఐ సాయికుమార్ తెలిపిన వివ రాల మేరకు మహారాష్ట్రలోని హ జిని గ్రామానికి చెందిన మాధవి (23)కి బాసర మండలం లోని దౌడాపూర్ గ్రామానికి చెందిన కర్మానే మనోజ్‌తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ప్రస్తు తం వారికి ఇద్దరు పిల్లలు సంతానం. కొంతకాలంగా మ నోజ్ మద్యం సేవించి ఇంటికి వచ్చి అదనపు కట్నం తే వాలని మాధవిని మానసికంగా, శారీరకంగా ఇబ్బందు లకు గురిచేసేవాడు. దీంతో మనస్తాపానికి గురైన మహిళ బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసు కుంది. భర్త వేధింపులతోనే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి రాంచందర్ ఫిర్యాదు మే రకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**లక్ష్మణచాంద, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఒడ్డెపెల్లి గ్రామానికి చెందిన పల్లపుబుచ్చ న్న (52) కొంతకాలంగా అనా రోగ్య సమస్యలతో బాధపడుతు న్నాడు. దీంతో మనస్తా పానికిగురై ఈ నెల 13న గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమా రుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పాముకాటుతో గర్భిణి మృతి

**బెజ్జూర్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండల కేంద్రానికి చెందిన స్రవంతి (22) అనే గర్భి ణీ పాము కాటుకు గురై మృతి చెందింది. బుధవారం భర్త శ్యాం స్రవంతి పత్తి చేనుకు వెళ్లింది. ఈక్రమంలో నీళ్లు తాగడానికి మోటార్ వైపు వెళ్తుం డగా, పాట ము కాటేసింది. గమనించిన భర్త వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రథమిక చికిత్స చేసి, బెల్లంపల్లికి రిఫర్ చేశారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. బేల మం డలంలోని సిర్సన్న, జూనోని రెవెన్యూ గ్రామంలో బబన్‌కు, గ్రామ శివారులోని పొలంలో పని చేస్తుండగా వైశాలిని పాము కాటువేశాయి వారిని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

# ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- అమరులైన పోలీసుల జ్ఞాపకార్థం కార్యక్రమాలు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

అక్టోబర్ 21 తేదీన నిర్వహించనున్న ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం తెలిపారు. ప్రజాసేవలో అమరులైన జిల్లా పోలీసుల జ్ఞాపకార్థం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజలు, విద్యార్థులు వారోత్సవాలలో పాల్గొనాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు కార్యాలయాలలో మరియు ప్రజల సమక్షంలో ఫ్లాగ్ డే (అమరవీరుల) వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాలకు సంబంధించి వివరాలను విడుదల చేయడం జరిగింది. ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్లాగ్ డేను విజయవంతం చేయాలని తెలిపారు. అక్టోబర్ 21న స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతి నిధులు స్థానిక ప్రజలు కలిసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న అమరవీరుల కుటుంబ సభ్యులకు అత్యంత గౌరవంతో ఆహ్వానించి, బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది.

**మెగా రక్తదాన కార్యక్రమం...**

జిల్లా పోలీసులు మరియు ప్రజల సహకారంతో ఈనెల 22వ తారీకున స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు భారీ ఎత్తున మెగా రక్తదాన కార్యక్రమాన్ని



ఏర్పాటు చేయనున్నట్లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**ఓపెన్ హౌస్ కార్యక్రమం....**

ఈనెల 23వ తారీఖున ఉదయం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, చేయు విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన అంశాలపై, పోలీసులు చేసిన ప్రతిభ, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. ప్రతి పోలీస్ స్టేషన్లో మండలల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహనను కల్పించడం జరుగుతుంది.

**సైకిల్ ర్యాలీ...**

అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసులు ఈనెల 23వ తారీఖున సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాలు**

వారోత్సవాలు మొదలు నుండి పూర్తి అయ్యేవరకు ఆదిలాబాద్ జిల్లాలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటుచేసి జిల్లా ప్రజలకు వారి ప్రాణత్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు.

**షార్ట్ ఫిలిం, ఫొటో పోటీలు...**

జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు యువత ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు, మరియు వీడియో గ్రాఫర్లకు, చిన్న డైరెక్టర్లకు, ప్రజలందరికీ పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు కమ్యూనిటీ పోలీసింగ్ మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసే సేవ, ఇతర పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడియోలను రూపొందించాలని, ఉత్తమ మొదటి మూడు ఫోటోలను మరియు వీడియోలను జిల్లా స్థాయిలో బహుమతిని ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను మరియు వీడియోలను ఈనెల 23 తారీకు లోగా వివరాలతో సహా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్ఐబి మరియు ఐటి కోర్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు...**

24 వరకు అన్ని పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించి ముగింపు వేడుకల్లో బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.




# విద్యార్థినులకు చెక్కుల పంపిణీ చేసిన కలెక్టర్





**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

బాలికాసాధికారత, బాలల హ క్కుల పరిరక్షణకు పనిచేస్తున్న మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణపై ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్, తాంసి, భీంపూర్ మండలాల్లోని 25 పాఠశాలలకు చెందిన 50మంది విద్యార్థినులకు రూ.5 వేల చొప్పున రూ.2.50లక్షల స్కాలర్షిప్ చెక్కులు అందజేశారు. బాలికా సాధికారత ఏ మొక్క ఉద్దేశంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధం, బాలలకు సంబంధించిన సమస్యల కొరకు ఏర్పాటు చేయబడిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి, కెరీర్ గైడెన్స్ గురించి, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు బాలికల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నారు, అలాగే బాల్యవివాహ నిషేధ చట్టం మరియు బాల్యవివాహాలను నిర్వహించడం కోసం తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురించి 25 పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు, బాల్యవివాహాల గురించి అవగాహన, అత్యవసర సమయాల్లో బాలల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన టోల్ ఫ్రీ నంబర్లతో కూడిన పోస్టర్లను 25 పాఠశాలలలో ఏర్పాటు చేశారు, పాఠశాలల పరిధిలోని ఆవాస ప్రాంతాలలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి చదువు యొక్క ఆవశ్యకతను సమాజానికి తెలుపుతూ అవగాహన కల్పించారు. అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డేవిడ్ రాజు, జిల్లా సంక్షేమాధికారి మిల్కా, మహిత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రమేశ్ శేఖర్ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, విద్యాశాఖ సీఎంవో తిరుపతి, సెక్టోరియల్ అధికారి రఘురమణ పాల్గొన్నారు.



### ప్రేంసాగర్ రావును పరామర్శించిన

# సీఎం,డిప్యూటీ సీఎం

### ఆసుపత్రిలో చికిత్సపై వైద్యులతో ఆరా

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు (పీఎస్సార్)ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను గురువారం కలిసి మాట్లాడారు. చికిత్సపై ఆయన సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, డాక్టర్ నాగేశ్వర రావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. కాగా, ఎమ్మెల్యే ఇటీవల అస్వస్థతకు గురికాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# రిమ్స్ ప్రొఫెసర్‌కు అవార్డు

### అవార్డు అందజేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఆస్పత్రి ప్రొఫెసర్ అ.శోక్, ఆయన సతీమణి గైనకాలజిస్ట్ రమకు హెల్త్ కేర్ లెజెండ్ అవార్డు దక్కింది. గురువారం హైదరాబాద్‌లోని నోవోటెల్ హోటల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు అవార్డు అందజేశారు. జిల్లాలో 30 ఏళ్లుగా రోగులకు సేవలందించగా హైబిజ్ సంస్థ ఆధ్వర్యంలో వీరిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమకు పలువురు వైద్యులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



# సీపీఆర్‌పై అవగాహన అవసరం

**ఇచ్చోడ, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

సీపీఆర్‌పై అవగాహన ఉండాలని సీహెచ్‌వో బ్రహ్మానందం రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో సీపీఆర్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో ప్రమాదాలు జరిగిన ప్పుడు గుండె వేగంగా కొట్టుకొని అగిపోయే ప్రమా దం ఉంటుందన్నారు. ఇలాంటి వ్యక్తులకు వెంటనే సీపీఆర్ చేస్తే ప్రమాదం నుంచి బయటపడే అవ కాశం ఉంటుదన్నారు. పీహెచ్ఎన్ రాజుబాయి, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉట్నూర్‌లో సీపీఆర్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని 108 ఈఏంటీలు కుంబోజి దత్తా త్రేయ, గణేన్లు అన్నారు. బస్సుల్లో ప్రయాణ సమయంలో ఎవరికైనా అత్యవసరం అయితే వెంటనే సీపీఆర్ చేయాలన్నారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. పైలెట్స్ రవీందర్, బస్సీ సుందర్ సింగ్ ఉన్నారు. సాత్నాల గ్రామంలో.. అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం సంభ వించినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు రక్షించవచ్చని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సుచల అన్నారు. భోరజ్ మండలంలోని గిమ్మ గ్రామంలో గురువారం ప్రాథమికున్నత



పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు సీపీఆర్ పద్ధతిని ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్ఈవో రాత్రెడ్డి, చంద్రశేఖర్, అనిత పాల్గొన్నారు. బేల మండలంలో... ప్రతి ఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన ఉండాలని బేల పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి గేడం నవీన, మెడికల్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన మృతదేహం

**నర్సాపూర్ (జి), అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం దుబాయ్ వెళ్లిన మండలంలోని తిమ్మాపూర్ (జి) గ్రామానికి చెందిన గోపు భూమయ్య (42) నెల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా గురువారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. గ్రామానికి చెందిన గోపు భూమయ్య దుబాయ్‌లోని సోనాపూర్ ప్రాంతంలో గల సీఆర్సీ కంపెనీలో ఏడాదిన్నరగా కార్మికుడిగా పనిచేస్తున్నాడు. నెలరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా యూఏఈ హెల్పింగ్ ఆర్గనైజేషన్ సంస్థ సహకారంతో బొమ్మ ప్రవీణ్, బొడ్డుపల్లి రాము, గన్నారపు హన్మాండ్లు, శ్రీనివాస్ కంపెనీ యాజమాన్యం, పీఆర్వోలతో మాట్లాడి మృతదేహాన్ని స్వగ్రా మానికి పంపించే ఏర్పాట్లు చేశారు. గురువారం స్వగ్రామానికి మృతదేహం చేరడంతో బాధిత కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య, కుమా రుడు, కూతురు ఉన్నారు.

# సరిహద్దులో అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వొద్దు

## కౌటాల సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**కౌటాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. కౌటాల సర్కిల్ పోలీసు కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, జరిగిన నేరాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసులపై నాణ్యమైన దర్యాప్తు చేసి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మర్డర్, డౌరీ డెత్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అవసరమైతే టెక్నికల్ సపోర్టు వినియోగించుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో గల పోలీసు స్టేషన్లను తరుచుగా సందర్శిస్తూ ఆయా కేసులపై సంబంధిత ఎస్‌హెచ్‌వోలకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. అలాగే సర్కిల్ పరిధిలో ఉన్న కేడీ, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను నిరంతరం చెక్ చేస్తూ వారి కదిలికలపై నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను క్రైం హాట్‌స్పాట్‌గా గుర్తించి నిఘాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూఎస్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. అంతర్‌రాష్ట్ర




సరిహద్దు ఉన్న ప్రాంతాల్లో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలో గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సర్కిల్ కార్యాలయం రికార్డుల నిర్వహణ దర్యాప్తు తీరు సంతప్తికరంగా ఉందని అభినందించారు. సీఐ సంతోష్‌కుమార్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతకు ముందు సీఐ కార్యాలయం రికార్డులను, పరిసర పరిశుభ్రతను పరిశీలించి అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను సీఐ సంతోష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ వాహిదుద్దీన్‌తో కలిసి మొక్కలు నాటారు.






## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందేలా చూడాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ముగింపు కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహారంపై గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంగన్వాడీ టీచర్ కవిత మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో శరీరానికి ఎక్కువ పోషకాలు అందేలా చూసుకోవాలన్నారు. రోజు తినే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## చెట్లు నరికిన వ్యక్తుల బైండోవర్

**జన్నారం, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

జన్నారం అటవీ డివిజన్ జన్నారం సెక్షన్ పరిధిలోని గొండుగూడ బీట్‌లో ఇటీవల చెట్లు నరికిన ఇద్దరిని తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఇన్చార్జి రేంజ్ అధికారి మమత తెలిపారు. జువ్విగూడ గ్రామానికి చెందిన జాదవ్ సుధన్, జాదవ్ దేవిదాస్‌లకు చెట్ల నరికివేతలో ప్రమేయమున్నట్లు విచారణలో తేలడంతో వారిపై కేసు నమోదు చేసి వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. సంవత్సరం వరకు చెట్లు నరికివేతకు పాల్పడితేపై ఇద్దరికి రూ.1లక్ష జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని రేంజ్ అధికారి హెచ్చరించారు. వారి వెంట బీట్ అధికారి లాల్‌బాయి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సాయంత్రం 6 తర్వాత ఇవి అస్సలు తినొద్దు



బాన పొట్ట భయం మిమ్మల్ని వెంటాడుతోందా..నోరు కట్టేసుకున్నా, గంటల తరబడి కసరత్తులు చేసినా పొట్ట కరగడం లేదా? అయితే, దానికి కారణం రాత్రిపూట మీ తిండి అలవాట్లేనని న్యూట్రీషనిస్టులు చెబుతున్నారు. పొట్ట రాకుండా ఉండాలన్నా.. వచ్చిన పొట్టను కరిగించుకోవాలన్నా సాయంత్రం ఆరు దాటాక ఈ ఆరు ఆహార పదార్థాల వైపు చూడొద్దని సూచిస్తున్నారు. తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్, హై ప్రొటీన్ పదార్థాలు, పాల ఉత్పత్తులు, రిఫైన్డ్ కార్బొహైడ్రేట్లు, డీప్ ఫ్రై చేసిన ఆహార పదార్థాలు పగటి పూట తినడం మంచిదని, రాత్రిళ్లు వాటి జోలికి వెళ్లొద్దని సలహా ఇస్తున్నారు. దీనివల్ల మీ పొట్ట ఫ్లాట్ గా మారుతుందని వివరించారు.

**షుగరీ ఫుడ్స్ :** కేకులు, బిస్కెట్లు, చాక్లెట్లలో క్యాలరీలు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట వీటిని తినడం వల్ల కొవ్వు పేరుకుపోయి పొట్ట వస్తుందని హెచ్చరిస్తున్నారు. అధిక బరువుకూ ఇదే కారణమవుతుందన్నారు.

**హెవీ ప్రొటీన్స్ :** ప్రొటీన్లు ఆరోగ్యకరమనే విషయం అందరికీ తెలిసిందే. కానీ రాత్రిపూట హై ప్రొటీన్ ఉండే మటన్ వంటి ఆహార పదార్థాలను తీసుకుంటే జీర్ణం కావడం కష్టమని నిపుణులు చెప్పారు. దీనివల్ల నిద్రకు దూరమయ్యే పరిస్థితి కూడా ఎదురవుతుందన్నారు. రాత్రిపూట మాంసాహారం తినదల్చుకుంటే చికెన్, గుడ్లు తీసుకోవడం కొంత మేలని వివరించారు.

**కార్బొనేటెడ్ డ్రింక్స్ :** కూల్ డ్రింక్స్, సోడా, బీర్ వంటి కార్బొనేటెడ్ డ్రింక్స్ వల్ల పొట్టలో గ్యాస్ తయారవుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో పొట్ట పెరగడం ఖాయమని చెప్పారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ పానీయాలను దూరం పెట్టడం ఉత్తమమని సూచిస్తున్నారు.

**డెయిరీ ఉత్పత్తులు :** రాత్రి పూట పాలు తాగడం, వెన్న, యోగర్ట్, పాలతో తయారుచేసిన క్రీములను తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధింత సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్ట పెరగడానికి కారణమవుతాయని చెప్పారు. సాయంత్రం ఆరు తర్వాత వీటిని తీసుకోవద్దని సూచిస్తున్నారు.

**రిఫైన్డ్ కార్బొహైడ్రేట్లు :** అన్నం, పాస్తా, బ్రెడ్ వంటి పదార్థాలంటే ఎంతగా ఇష్టం ఉన్నప్పటికీ రాత్రిపూట వాటిని తీసుకోవద్దని నిపుణులు చెప్పారు. ఈ పదార్థాల వల్ల ఇన్సులిన్ స్థాయులు పెరిగి పొట్ట వస్తుందని హెచ్చరించారు.

**డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ :** పకోడీలు, కచోరీ, సమోసాలతో పాటు వేపుళ్లకు డిన్నర్ లో చోటివ్వకుండా జాగ్రత్త పడితే మీ పొట్ట ఫ్లాట్ గా ఉంచుకోవచ్చని నిపుణులు తెలిపారు. నూనెలో బాగా వేయించిన పదార్థాలలో క్యాలరీలు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయని, ఇవి మీ జీర్ణక్రియను మందగించేలా చేస్తాయని వివరించారు. ఫలితంగా పొట్టలో కొవ్వు పేరుకుపోతుందని, తరచూ రాత్రిపూట వీటిని తీసుకుంటే పొట్ట రావడం ఖాయమని హెచ్చరించారు.

## ఇందనల్లి రేంజ్ అధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

**జన్నారం, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**



జన్నారం అటవీ డివిజన్ ఇందనల్లి రేంజ్ అధికారిగా లక్ష్మీనారాయణ గురు వారం బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి డివిజన్ కుశ్నపల్లి రేంజ్‌లో డీఆర్వోగా పని చేస్తున్న ఆయనను ఇంచార్జ్ రేంజ్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేంజ్ పరిధిలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## 'సింగరేణి' పెనువిషాదానికి 22 ఏళ్లు

**కోల్‌బెల్ట్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)**

సింగరేణి చరిత్రలోనే రెండో అతిపెద్ద ప్రమాదంగా, సంస్థ ప్రతిష్టకు మాయని మచ్చలా, కార్మిక వర్గానికి పీడకలగా మిగిలిన 8ఏ గని ప్రమాదానికి నేటితో 22 ఏళ్లు నిండాయి. 2003 అక్టోబర్ 16న అర్ధరాత్రి రామగుండం రీజియన్-2 డివిజన్ పరిధిలోని జీడీకే-8ఏ గనిలో పైకప్పు నుంచి బండరాయి కూలిన ఘటనలో పది మంది కార్మికులు దుర్మరణం చెందారు. మృతదేహాలను వెలికితీసేందుకు రెస్క్యూ సిబ్బంది రెండు రోజులపాటు శ్రమించాల్సి వచ్చింది. మృతి చెందిన కార్మికుల జ్ఞాపకార్థం గని సమీపంలోనే స్మారక స్తూపం నిర్మించగా, నేడు అక్కడ సంస్మరణ సభ నిర్వహించనున్నారు.

**ఆరోజు ఏం జరిగిందటే..**

ఆర్జీ-2 పరిధిలోని 8ఏ గనిలో 2003 అక్టోబర్ 16న రెండో షిఫ్టు ముగిసింది. నైట్ షిఫ్టు డిస్ట్రిబ్యూషన్ అనంతరం కార్మికులు గనిలోకి వెళ్లారు. అర్ధరాత్రి 1.30 సమయంలో గనిలోని తొమ్మిదో డీప్ సమీపంలో ఎలాంటి శబ్దం రాకుండా బండ కూలింది. 12 మంది కార్మికులు విధులు నిర్వహిస్తుండగా.. ఇద్దరు తృటిలో తప్పించుకున్నారు. మిగిలిన పదిమంది అక్కడికక్కడే చనిపోయారు.. 4 నెలల ముందే 7ఎల్‌పీలో జరి గిన ప్రమాదంలో 17 మంది కార్మికులు మృతి చెందారు. కార్మికుల మృతికి చిహ్నంగా ప్రతి ఏడాది అక్టోబర్ 17న మృతులను స్మరిస్తూ స్తూపం వద్ద నివాళులు అర్పిస్తారు.



# దండారి సంబరాలు ప్రారంభం

**సిర్పూర్ (యు), అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** ఆదివాసీ గ్రామాల్లో దండారి(ఎత్మసార్ దైవం)సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆదివాసీ గూడేలలో ప్రస్తుతం ఎక్కడ చూసినా గుస్సాడి నృత్యాలు, డప్పుల మోతలు వినిపిస్తున్నాయి. ఆదివాసీలు నిర్వహించే దండారి ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. దీపావళి పండుగకు నాలుగైదు రోజుల ముందు ముఖ్యంగ దండారి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించడం ఆదివాసీల అనవాయితీ. పండుగ అనంతరం నిర్వహించే కోలబోడి పండుగతో ముగుస్తాయి. మండలంలోని ఖాతీగూడ, పూల్లర, పంగడి, నేట్నూర్, పాములవాడ, శేట్టిహాడ్పూర్, కోహినూర్, పిట్టగూడ, రాఘాపూర్, బండేయేర్, మూంజీగూడ, సీతాగోంది, ధనోర, పెద్ద దోబ తదితర ఆదివాసీ గ్రామలలో దండారి వేడుకలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ఆదివాసీ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని ఉంది. గురువారం పూల్లర గ్రామానికి చెందిన దండారి మండల కేంద్రంలోని ప్రెసిడేంట్‌గూడలో గల సిర్పూర్‌కర్ ఆత్రం వంశీయుల పెద్ద దేవుడి దర్శనం కోసం చేరుకున్నారు. ఈ సందర్భంగా జైనూర్ సీఐ రమేశ్, జైనూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సిర్పూర్(యు) ఎస్సై రామకృష్ణ, నాయకుడు తోడసం ధర్మరావు దండారి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆదివాసీల గుస్సాడి నృత్యాలను తిలకించారు. కార్యక్రమంలో సిర్పూర్‌కర్ ఆత్రం వంశీయుల లింబారావు కటోడ(కులగురువు), గ్రామ పటేళ్లు దుర్వా మోతిరాం, ఆనంద్‌రావు, నేహ్రూ, జ్యోతిరాం, మానిక్‌రావు, కర్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు

- కల్వరీ చర్చ్ పాస్టర్ ప్రవీణ్
- వేల సంఖ్యలో హాజరైన క్రైస్తవులు






**కాసిపేట, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలుచేపడుతున్నట్లు ప్రముఖ కల్వరీ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ చేపట్టిన 50 రోజుల ఉపవాస దీక్షల సభ గురువారం రాత్రి అట్టహాసంగా ముగిసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల నుంచి భారీగా క్రైస్తవులు తరలి వచ్చారు. ఉపవాస దీక్ష ముగింపు సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చిన క్రైస్తవులను ఆశీర్వదించారు పాస్టర్. పాస్టర్ ప్రవీణ్ ప్రసంగిస్తూ.. దేశ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎటువంటి భేదాభిప్రాయాలు, రాగద్వేషాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని, మంచి మార్గాలే మనగడకు పునాది అని అన్నారు. ముగింపు సభకు జనాలు అధిక సంఖ్యలో తరలిరావడంతో పోలీసులను బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ షారూన్, నిర్వాహకులు శ్రీనివాస్, క్రైస్తవులు పాల్గొన్నారు.



## పార్టీ నిబంధనల మేరకే
# డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక
## ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్

**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పార్టీ ఆది స్థానం ఆదేశాలతో నియమ నిబంధనలను అనుసరించి డిసిసి అధ్యక్ష పదవికి అర్హులను ఎంపిక చేస్తామని ఏఐసీసీ ప్రతినిధి, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ కో ఆర్డినేటర్లు శివలింగ్ శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, జ్యోతిలతో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందుకోసం జిల్లాపై పట్టున్న, నాయకుల, కార్యకర్తలతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న, అందరిని కలుపుకుపోయే వ్యక్తిత్వమున్న, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడిని ఎంపిక చేస్తామన్నారు. పార్టీ లైన్ ప్రకారం బలమైన, పార్టీ కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకునేందుకు జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తల వద్దకు వెళ్లి వారి ఒపినియన్ కూడా తీసుకుంటామన్నారు. అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న వారిలో నుంచి ఆరుగురిని ఎంపిక చేసి అధిష్టానంకు అందజేస్తామన్నారు.

# అక్షరభ్యాస మండపంలో స్వామివారి అనుగ్రహ భాషణం

## నేడు బాసరకు శృంగేరి పీఠం జగద్గురువులు విదుశేఖర భారతి మహాస్వామి రాక



**ముథోల్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర విజయ యాత్రలో భాగంగా శుక్రవారం బాసర పుణ్య క్షేత్రానికి దక్షిణామ్నాయ శృంగేరి పీఠం జగద్గురువులు విదుశేఖర భారతి మహాస్వామి విచ్చేయనున్నట్లు బాసర ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి గురువారం తెలిపారు. వ్యాసాలయం నుండి శ్రీ స్వామివారికి పూర్ణకుంభ స్వాగతం అనంతరం అమ్మవారి దర్శనం తదుపరి ధూళి పాదపూజ శ్రీ స్వామివారిచే సాధారణ అక్షరాభ్యాస మండపంలో స్వామివారి అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. అనంతరం గోదావరి సమీపాన గల చంద్రమౌళీశ్వర ఆలయంలో మహాపూజలో పాల్గొననున్నట్లు తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పనులు వేగవంతం చేయాలి

## దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం ప్రదీప్ కామ్లె



**ఆదిలాబాద్, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం ప్రదీప్ కామ్లె గురువారం పరిశీలించారు. రైల్వే స్టేషన్‌లో పనులు ఎలా జరుగుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనుల్లో చేపట్టాల్సిన మార్పులను అధికా రులకు సూచించారు. మూడేళ్లుగా కొనసాగుతున్న పనులను పరిశీలించి మరింత వేగ వంతం చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్ సుందరీ కరణతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. డీఆర్ఎంతో పాటు ఇంజినీరింగ్ అధికారులు, ఆర్పీఎఫ్ సీఐ ఏడుకొండలు, పీఆర్వో రాజేశ్ షిండే తదితరులు ఉన్నారు.

# నిజాలు నిగ్గు తేలేనా?

- 15 రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిస్తాం
- ఫిర్యాదులను విచారించిన ఆడిట్ అధికారి దేవేందర్



**మంచిర్యాల, అక్టోబర్ 16 (ప్రభాత సమాచారం)** మంచిర్యాలలోని ప్రాథమిక కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘంలోని సభ్యులు చేసిన ఫిర్యాదులపై గురువారం విచారణ అధికారిగా వచ్చిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ కోఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ దేవేందర్ ఫిర్యాదుదారుల, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కాలేజీ రోడ్‌లోని కల్లు డిపోలో విచారించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇరు వర్గాల ఫిర్యాదులను పరిశీలించి, వారి నుంచి సమాచారం సేకరించామని, ఈ వివరాలను పక్షం రోజుల్లోపు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. సంఘం నియమ నిబంధనల మేరకే విచారణ జరు గుతుందని, బైలా ప్రకారం విచారించి నివేది క అందజేయడం జరుగుతుందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరి పామన్నారు. అనంతరం ఫిర్యాదుదారులు సైతం వారికి జరిగిన అన్యాయంపై మీడియా దృష్టికి తీసుకువచ్చారు.